# యువతకు ఆత్మవిశ్వాసమే అసలైన బలం...

### కె.సి.పి. సిద్ధార్థ ఆదర్శ్ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూలు 33వ సంస్థాపనా దినోత్సవంలో వక్తలు



**కానూరు, సెల్ఐటి న్యూస్:-** యువతకు ఆత్మవిశ్వాసమే అసలైన బలం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. సిద్ధార్థ అకాడమి వారి కానూరులోని కె.సి.పి. సిద్ధార్థ ఆదర్శ్ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూలు 33వ సంస్థాపనా దినోత్సవ వేడుకలు, విద్యార్థుల క్యాబినేట్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాలు శనివారం నాడు ఘనంగా జరిగాయి. వేడుకలకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్‌వేస్ సీఈవో ఎస్.వి.కృష్ణారెడ్డి విచ్చేసి మాట్లాడుతూ, నేను సాధించగలను అనే ఆత్మ విశ్వాసాన్ని విద్యార్థులు ఎల్లప్పుడూ కలిగి ఉండాలని, ఎప్పుడైనా ఒకవేళ తప్పు చేసినట్లయితే ఆ తప్పును ఒప్పుకుని సరిదిద్దుకుంటే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. పాఠశాల క్యాబిట్‌కు ఎంపికైన విద్యార్థులకు ఆయన బ్యాడ్జీలను ధరింపజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ మనోజ్ కర్మాకర్ కాబినెట్‌చే ప్రమాణ స్వీకారం చేయించి మాట్లాడుతూ, ఆధునిక విద్యా విధానంలో విలువలకు అత్యున్నత ప్రాధాన్యతను ఇస్తున్నామని, విద్యార్థులను కావేరి, గంగా, గోదావరి, కృష్ణ, పెన్న, యమునా అనే 6 గ్రూపులుగా విభజించి ప్రతి గ్రూపునకు ఇద్దరు నాయకులను, నలుగురు ప్రిఫెక్టులను ఎంపిక చేశామన్నారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాల కన్వీనర్ వీరపనేని శశికళ అభినందనలు తెలిపి మాట్లాడుతూ, మంచి నడవడిక, వ్యక్తిత్వం, నాయకత్వం వంటి లక్షణాలతో మిగిలిన విద్యార్థులలో స్ఫూర్తిని, ప్రేరణను కలిగించాలని, తద్వారా లక్ష్యాలను సాధించగలరని తెలిపారు. విద్య వినయాన్నిస్తుందని, ఎంత ఎదిగినా ఒదిగి ఉంటే గొప్ప వ్యక్తులు కాగలరని సూచించారు. నాసా హ్యూమన్ ఎక్స్‌ప్లోరేషన్ రోవర్ చాలెంజ్ కాంపిటీషన్ – 2023లో విజయాన్ని సాధించిన మాస్టర్ చిట్టినేని ఆకర్ష్ సాయి అక్షరలను ఈ సందర్భంగా సత్కరించారు. వివిధ పోటీల్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో ఇన్విక్టా సంస్థ డైరెక్టర్ జొన్నలగడ్డ వివేకానందమూర్తి, అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో కాకాని తరుణ్, పాఠశాల ప్రిన్సిపల్ మనోజ్ కర్మాకర్, వైస్ ప్రిన్సిపాల్ సాయికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పాఠశాల సంస్థాపనా దినోత్సవం



వేడుకల్లో ఎస్‌వీ కృష్ణారెడ్డి, కన్వీనర్ వీరపనేని శశికళ, ప్రిన్సిపల్ మనోజ్‌కర్మాకర్, తదితరులు

**కానూరు, న్యూస్‌టుడే:** విద్యార్థులు చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ఇన్‌లాండ్ వాటర్ ఫేస్ సీఈవో ఎస్‌వీ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం కేసీపీ సిద్ధార్థ ఆదర్శ పాఠశాలలో 33వ సంస్థాపనా దినోత్సవంలో ఆయన మాట్లాడారు. అనంతరం పాఠశాల క్యాబినెట్‌కు ఎంపికైన విద్యార్థులతో ప్రమాణ స్వీకారం చేయించి వారికి బ్యాడ్జీలు అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కన్వీనర్ వీరపనేని శశికళ, ప్రిన్సిపల్ మనోజ్‌కర్మాకర్, కాకాణి తరుణ్, వైఎస్ ప్రిన్సిపల్ సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం మెండుగా ఉండాలి

### ఏపీ ఇన్లాండ్ వాటర్ వేస్ సీఈవో ఎస్వీ కృష్ణారెడ్డి

**పెనమలూరు, జూలై 15 :** కానూరు కేసీపీ సిద్ధార్థ రెసిడెన్షియల్ పాఠశాల 33వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీ ఇన్లాండ్ వాటర్ వేస్ సీఈవో ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, నేను సాధించగలను అనే ఆత్మవిశ్వాసం విద్యార్థుల్లో మెండుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల క్యాబినెట్‌కు ఎంపికైన విద్యార్థులచే పాఠశాల కన్వీనర్ వీరపనేని శశికళ, ప్రిన్సిపాల్ మనోజ్ కర్మాకర్‌లు ప్రమాణం చేయించారు. శశికళ మాట్లాడుతూ, మంచి నడవడికతో, నాయకత్వంతో విద్యార్థుల్లో ప్రేరణ కలిగించాల్సిన బాధ్యత కేబినెట్ సభ్యులపై ఉందన్నారు. నాసా హ్యూమన్ రోవర్ ఛాలెంజ్ కాంపిటీషన్‌లో విజయం సాధించిన చిట్టినేని ఆకర్ష్, సాయి అక్షరలను ఈ సందర్భంగా సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఇన్విక్టా సంస్థ డైరెక్టర్ జొన్నలగడ్డ వివేకానందమూర్తి, అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో కాకాని తరుణ్, వైస్ ప్రిన్సిపాల్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న కేసీపీ యాజమాన్యం